414) సామంతం/కాంభోజి

ప॥ అరసి వేరొకచో ముక్తుడుగగవలదు। సారపు లౌకికవిమోచనమే ముక్తి॥

చ॥ మొగి బుణ్యపాపవిముక్తియే ముక్తి। వెగటు బ్రపంచము విముక్తే ముక్తి।
తగులు సంసారబంధవిముక్తే ముక్తి। జగములో గలుగు యాశాముక్తే ముక్తి॥

చ॥ కామక్రోధాదిసంగవిముక్తే ముక్తి। వేమారు రుచులపై విముక్తే ముక్తి।
నాముల దేహాభిమానపుముక్తే ముక్తి। పామెడి కోరికలసంపదముక్తే ముక్తి॥

చ॥ ముందువెనుకల కర్మమోచనమే ముక్తి। అంది సుఖదుఃఖభయముక్తే ముక్తి।
కందువ శ్రీవేంకటేశుగని యందె శరణని। విందుల నితరసేవావిముక్తే ముక్తి॥